నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం
18 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం



■ అయిదేళ్ల జగన్ పాలనలో ప్రకాశం అభివృద్ధిలో అంధకారం

■ విరిగిన గుండ్లకమ్మ గేటు పెట్టలేని అసమర్థ వైసిపి ప్రభుత్వం

■ త్వరలో వెలుగొండ, యర్రం చిన్నపోలిరెడ్డి, భవనాసి రిజర్వాయర్ పనులను పూర్తి చేస్తాం

■ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు అభినందనలు వెల్లువ

■ మర్యాదపూర్వకంగా కలసిన ఏపి ఎస్‌పిడిసీఎల్ సిఎండీ సంతోష్‌రావు

జె.పంగులూరు, మేజర్ న్యూస్: ఐదేళ్ళ జగన్ పాలనలో రాష్ట్రంతో పాటు ప్రకాశం జిల్లా అభివృద్ధిలో అంధకారంలోకి వెళ్లిందని, ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో వరుసగా 5వ సారి విజయదుందుభి మోగించిన గొట్టిపాటి రవికుమార్ ముప్ప వరం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో సోమవారం పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రికి నియోజకవర్గ నలు మూలల నుండి కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలియజేశారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు పలువురు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పరిపాలనలో ఉమ్మడి ప్రకాశంజిల్లా అభివృద్ధికి నోచుకోలేకపోయిందని, గుండ్లకమ్మ జలాశయానికి గేట్లు నిర్మించకుండా లక్షలాది ఎకరా లకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందకుండా ముఖ్యంగా 2 వేల జాలర్ల

మిగతా 3లో





5 లో...



# అభివృద్ధి ప్రదాతకు ఘన స్వాగతం

రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు జననీరాజనం

చరిత్రను తిరగరాసి కీలకశాఖను అందుకున్న వైనం

అభివృద్ధితో దూసుకువెళ్లనున్న రేపల్లె నియోజకవర్గం

అందరివాడిగా ప్రజల్లో చెరగని ముద్ర అనగాని సొంతం



8 లో...



# సైకో పాలన అంతం సుపరిపాలన మా పంతం

త్వరలో అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభం

ఒంగోలులో అన్న క్యాంటీన్ల వద్ద అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల, షేక్ రియాజ్

# వైకాపాకు మాజీ మంత్రి శిద్ధా గుడ్‌బై

## రాజీనామా పత్రాన్ని జగన్మోహన్ రెడ్డికి పంపిన శిద్ధా రాఘవరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామ లేఖను సోమవారం మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి పంపించారు. నా వ్యక్తిగత కారణాల రీత్యా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.



6 లో...

మంత్రి డాక్టర్ స్వామిని కలసిన ఎస్పీ సునీల్



8 లో...

ఎంపి మాగుంటకు ఘన స్వాగతం పలికిన తెదేపా శ్రేణులు



8 లో...

# భక్తిశ్రద్ధలతో బక్రీద్

ఒంగోలులోని ఈద్గాలో, మసీదుల్లో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

## దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి ప్రతీక బక్రీద్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దైవ ప్రవక్త ఇబ్రహీం వారి త్యాగానికి ప్రతీక గా ఈద్ అల్ అధా(బక్రీద్) పండుగను మండల పరిధిలో ముస్లిం సోదర,సోదరీమణులు సోమ వారం ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండల పరిధిలోని భట్టిప్రోలు,అద్దేపల్లి, ఐలవరం, పల్లికోన,వెల్ల టూరు,వేమవరం గ్రామాలలో ముస్లిం సోదరులు ఉదయాన్నే మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మసీదుల నుండి ర్యాలీగా గ్రామాల సమీపంలో నున్న ఈ ద్గాల వద్దకు వెళ్లారు.అక్కడ గురు వులు ప్రార్థనలు చేయగా ప్రతి ఒక్కరూ ఆలపించారు. ఇక్కడ ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ప్రపంచ శాంతి సమానత్వం సౌభాతృత్వం కోసం దువా నిర్వహించారు. ఒకరికొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని మితా యిలు పంచి,పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనం తరం పేదలకు వస్త్రా నగదు రూపంలో దానాలు చేశారు.ఈద్గాల వద్ద ప్రార్థనల లో అనేకమంది ముస్లిం పెద్దలు,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరుల పవిత్ర పండుగ త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ సందర్భంగా సో మవారం రేపల్లె పట్టణంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక నమా జ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ బక్రీద్ వేడుకలలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, తెలుగుదేశం నాయ కు లు తాతా ఏడుకొండలు, పంతాని సాయికుమార్, కేసన రామకృష్ణ, డొక్కు బుజ్జి , జమీర్, ఖాదర్ ఖాన్, ఎస్కే వలి, అమీర్ భాష, ముస్లిం సోదరులు లకు శుభాకాంక్ష లు తెలిపారు. అనంతరం నాయకులను ముస్లిం సోదరులు దుశ్యాలు వాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

## ఎమ్మెల్యేను కలిసిన గవర్నమెంట్ ఎంప్లాయిస్



బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ని బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాప ట్ల జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, కార్యదర్శి పి.శ్రీనివాస రావు, ఇతర కార్యవర్గ సభ్యులు పి.అమ్మయ్య, బేనర్జి, ఉదయ్ గోపి, రత్న కుమారి, వేంకటరమణమ్మ, రాంబా బు,సుబ్బరావు,ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీస్ అధికారులు

రేపల్లె, మేజర్‌న్యూస్: బక్రీద్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రేపల్లె డి.ఎస్.పి మురళి కృష్ణా సూచనలతో బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఏద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు విఘా తం కలుగకుండా మసీదులు, ఈద్గాల వద్ద పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ నజీర్ బేగ్



మాట్లాడుతూ సర్వమత సమ్మేళనమైన మన భారతదేశంలో ప్రతీ ఒక్కరు ఇతరుల మనోభావాలను, ఆచార వ్యవహారాలను గౌరవించుకోవాలన్నారు. పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఇవ్వకుండా ముందు నుంచే పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సాయిబాబా

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బక్రీద్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు అద్దేపల్లి గ్రామాలకు చెందిన ముస్లిం యువకులు పలువురు సోమవారం స్థానిక తెలు గుదేశం పార్టీ కార్యాలయంలోమిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా ముస్లిం యువకులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.వారు సాయిబాబాకు మిఠాయిలు అందించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ బక్రీద్ పండుగ సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ము స్లిం సోదర సోదరీమణులు ముస్లింల పవిత్ర స్థలం అయిన మక్కా(హజ్ యాత్ర)ను సందర్శించే ప్రపంచ మానవాళి కోసం ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో



ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షు లు ఇర్ఫాన్ బేగ్,ఎండి సోహెల్,కౌసర్,బషీర్,సమీర్,డొక్కు శ్రీనివాసరావులు,గొట్టుముక్కలవంశి,లింగం ప్రసాద్,కుంచే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీ క అని మానవత్వ లక్షణాలలో త్యాగం చాలా గొప్ప గుణం అని హాఫీజ్ జనాబ్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ సందేశం ఇచ్చారు .మహా ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం వారు దైవ సందేశానుసారం తమ ప్రియాతి ప్రియమైన పుత్రుడు ఇస్మా యిల్ జబీయుల్లాను భగవంతునికి సమర్పించడానికి సంసి ద్ధులయ్యారని వారి త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. జమేదార్ పేటలోని ఈద్గాహ్ లో హాఫీజ్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించటం జరిగింది. ప్రార్థన అనం తరం షబ్బీర్ హుస్సేన్ పై సందేశాన్ని ప్రబోధించారు. ఖుర్బా నీ ఇవ్వటం వలన పేద సాదలు కూడా ఆనందంగా పండు గ జరుపుకుంటారని తెలియజేశారు. ప్రముఖ సాహితీవేత్త అబ్దుల్ ఖాదర్ జీలానీ మాట్లాడుతూ భగవంతుని ఆజ్ఞను ప్ర వక్త ఇబ్రహీం అలైహిస్సలాం వారు శిరసా వహించారని అదే



విధంగా తండ్రి ఆజ్ఞ ప్రకారం తన్ను తాను భగవంతునికి సమర్పించుకోవటానికి ప్రవక్త ఇస్మాయిల్ జబీయుల్లా వారు తమ పూర్తి సంసిద్ధతను తెలియజేశారని ఇటువంటి దేవుని పట్ల అచంచల విశ్వాసం తండ్రి ఆజ్ఞను తూ చ తప్పక పాటి ంచే గొప్ప గుణం సమాజానికి ఎంతో అవసరమని తెలియ జేశారు .ఈ కార్యక్రమంలో అంజుమన్ ఎ ఇస్లామియా బాప ట్ల ఉపాధ్యక్షులు బాజీ, ఖాదర్ వలీ, బాష షేక్ ఇస్మాయిల్ జబీబుల్లా మస్తాన్ వలి మూసా కలీముల్లా పాల్గొన్నారు.

# బక్రీద్ పర్వదినాన ప్రశాంతమైన వాతావరణం లో ప్రార్థనలు పూర్తి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మసీదులు, ఈద్గాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన జిల్లా పోలీస్ అధికారులు.జూన్ 17న సోమ వారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆద ేశాల మేరకు ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులే కుండా, ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా మసీ దులు, ఈద్గాల వద్ద జిల్లా పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ సర్వమత సమ్మేళనమైన మన భారతదేశంలో ప్రతీ ఒక్కరు ఇతరుల మనోభావాలను, ఆచార వ్యవహారాలను గౌరవించుకోవాలన్నారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఇవ్వకుండా ముందు నుంచే పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు



చేశామన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా నిఘా ఉంచామని, సోషల్ మీడియాపై నిరంతర పర్యవేక్షణ ఉంచామని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## ఫర్నిచర్‌ను దొంగిలించిన జగన్‌ను అరెస్ట్ చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమం త్రిగా ఉన్న సమయంలో జగన్ పర్నిచర్ పేరుతో రూ 50 కోట్ల ప్రజా ధనాన్ని సొంత ఇంటి కోసం దుర్వినియోగం చేసినందుకు వెంటనే అరెస్టు చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు,రాష్ట్ర ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు కు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.సోమ వారం భట్టిప్రోలులో ఆయన విలేక రులతో మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలం లో రూ 11 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చాడని శ్రీనివాస రావు పేర్కొన్నారు. జగన్ నుండి వెంటనే ఫర్నిచర్ ను రికవరీ చేయాలని డిమాం డ్ చేశారు.దీనితోపాటు కోడికత్తి, గుల కరాయి కుట్రల పైన హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వేల్పూ రి డిమాండ్ చేశారు.నిరుపేద అని చెప్పిన జగన్,ప్రజా ధనంతో అత్యంత విలాస వంతమైన జీవితం గడిపిన వ్య క్తి అని శ్రీనివాసరావు తెలిపారు. లక్ష ల మంది వాలంటీర్ల జీవితాలను ఎన్ని కల కోసం బలి చేసిన జగన్‌ను చరిత్ర క్షమించదని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## నూతన ఫోటోగ్రాఫర్స్ కమిటీ ఏర్పాటు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం టౌన్ హాల్ నందు బాపట్ల ఫోటోగ్రాఫర్స్ నూతన అసోసియేషన్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ అసోసియేషన్ లో బాపట్ల పట్టణం లోని ఫోటోగ్రాఫర్స్ తో పాటు చుట్టుప్ర క్కల గ్రామాలలో ఉన్న ఫోటోగ్రాఫర్స్ ను కుడా ఈ అసోసియేషన్ లో సభ్యులుగా చేర్చుకోవటం జరిగింది.ఈ అసోసియేషన్ పేరును భావపురి ఫోటో గ్రాఫర్స్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసి యేషన్‌గా నిర్ణయించటం జరిగింది. తదుపరి కమిటిని ఎన్నుకోవటం జరిగి ంది ఈ అసోసియేషన్ కమిటిలో గౌర అధ్యక్షు లుగా వాహిని ప్రసాద్, పి.వి. య స్ నాగరాజు, అధ్యక్షులుగా,కే .సిదార్ధ రెడ్డి, ఉపాధ్యక్షులు,ఆదిశేషు, కార్య దర్శి,య స్ .కే జాని , సహాయ కార్య దర్శి, డి.నాగేశ్వరావు, కోశాధికారి, యన్.శ్రీని వాసరావు లను ఎన్నుకో వటం జరిగింది.

# మతిస్థిమితం లేని యువతను సఖి సెంటర్‌కి తరలింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఆర్టిసి బస్టాండ్ నుండి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాలసుబ్రమణ్యం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సఖి వన్ స్టాప్ సెంటర్, అడ్మినిస్ట్రేటర్ యన్.జ్యోతి సుప్రియకి ఫోన్ చేసి బస్టాండ్ నందు గత పది రోజుల నుండి గుర్తు తెలియని, మతిస్థిమితం లేని సుమారు 20 సంవత్సరాలు వయస్సు కలిగిన మహిళ అక్కడే తిరుగుతూ వుంది ఆమె విషయంలో ఏమైనా చెయ్యగలరా అని అడిగియున్నారు. పై సమాచారం పై స్పందించి సదరు విషయంను పీడీ కె.మాధురికి దృష్టికి తీసుకొని వెళ్లి వారి అనుమతితో సఖి సిబ్బంది ద్వారా రెస్క్యూ చేసి రిమ్స్



ప్రాగణంలో వున్నా సఖి సెంటర్‌కు తీస్కొని వొచ్చి, ఆమెను శుభ్రం చేసి ఆశ్రయం కల్పించటం జరిగింది. సదరు మహిళ వివరాలు సేకరించే ప్రయత్నం చేయుచున్నాము. వివరాలు సరిగా చెప్పలేక పోవుచున్నది, సదరు మహిళను రెస్క్యూ చేయడంలో సుభాషిణి, కేస్ వర్కర్, దీవెన పాల్గొన్నారు. సదరు మహిళ వివరాలు కనుగునే ప్రయత్నం గౌతమీ పిఎఫ్ఓ పరిశీలించుచున్నారు. ఆపదలో ఎవరైనా మహిళలు ఉంటే 181 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేసిన వెంటనే స్పందిస్తామని సెంటర్ అడ్మినస్టరేటర్ జ్యోతి సుప్రియ తెలియజేశారు.

# వేడుకగా శ్రీగిరి బ్రహ్మోత్సవాలు

## శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 28 వ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువుగా జరుగుతున్నాయి. కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో యాగశాల పూజలు, హోమాలు, ఉత్సవమూర్తుల కు విశేష స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీవారికి పన్నీరు పుష్పాలతో సహస్ర నామార్చన జరిగింది. ఊంజల సేవను పురస్కరించు కుని ఏర్పాటు చేసిన శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు ప్రముఖ గాయకులు వివిఎస్ వినోద్ కుమార్ భక్తి సంగీత విభావరి ప్రేక్షకులకు వీనుల విందు చేయడంతో పాటు రస పారవశ్యాన్ని కలుగ చేసింది.



**18న జరిగే కార్యక్రమాలు...**

శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళ వారం ఉదయం యాగశాల పూజలు, ప్రాకారోత్సవం, చూర్ణోత్సవం, విశేష స్నపన తిరుమంజనం, చక్రస్నానం, సాయంత్రం ధ్వజ అవరోహణ, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహిస్తారు. శ్రీవారికి హనుమంత వాహన సేవ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త.. నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణ శ్రీ వేంకటేశ్వర వైభవం అనే అంశంపై ఉపన్యసిస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# మార్కాపురం ప్రత్యేక జిల్లాగా మారటం తథ్యం: ఎంపి మాగుంట





మార్కాపురం, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు ఘన విజయం సాధించిన మాగుంట శ్రీనివాసరెడ్డి మొదటిసారిగా సోమవారం మార్కాపురం పట్ట ణంలో పర్యటించారు. ఈసందర్భంగా మొదటి గా పట్టణంలోని మార్కెట్ యార్డ్ కూడలి వద్ద తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలి కాయి. తదనంతరం జవహర్ నగర్‌లోని మాగుంట కార్యాలయం వరకు టిడిపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాల యంలో ఎంపీ కేక్ కట్ చేసి శ్రేణులకు పంచి పెట్టారు. తరువాత ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, కందుల విగ్నేష్ రెడ్డి, కందుల రోహిత్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కందులకు పశువైద్యాధికారి అభినందనలు

**ఎమ్మెల్యే కందులను మర్యాదపూర్వకంగా కలిసిన పశువైద్యాధికారి**



పొదిలి, మేజర్ న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజ యం సాధించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పొదిలి మండలం ఉన్న గురవాయి పాలెం పశువైద్యాధి కారి మంచికల మణి శేఖర్ ఆదివారం మార్కాపురంలోని ఆయ న నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డికి బొకే అందజేసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.

## ఆల్కహాల్ మత్తు పురుషుల కంటే మహిళలకే ఎక్కువ కిక్ ఇస్తుంది..!

ఆల్కహాల్ మత్తు స్త్రీలతో పోల్చితే పురుషులకు భిన్నంగా ఉంటుంది ఎందుకంటే ఇది వినియోగం తర్వాత శరీరంలో బయోకెమిస్ట్రీకి భిన్నంగా స్పందిస్తుంది. కాబట్టి లేడీస్, రాబోయే కొద్ది రోజుల్లో మీ ఆరోగ్యం బాగుపడాలని మీరు కోరుకుంటే, తక్కువ ఆల్కహాల్ తీసుకోవడం మీకే మంచిది.

మద్యం దుర్వినియోగం ఎక్కువగా ఉంటుంది ...

మద్యం సేవించిన తరువాత పురుషుల శరీరాల కంటే మహిళల శరీరంలో రక్తం ఎక్కువ ప్రభావితం అవుతుంది. ఇది పురుషులలో మద్యం దుర్వినియోగం యొక్క ప్రాబల్యం పెరగడానికి దారితీసింది.

ఆల్కహాల్ మొత్తం పెరిగేకొద్దీ, మహిళలకు కేటాయించిన ఈస్ట్రోజెన్ పరిమాణం కూడా పెరుగుతుంది. ఈస్ట్రోజెన్ మొత్తాన్ని పెంచడం ఆరోగ్యాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. మొటిమలు, మైకము, ఊబకాయం వంటి సమస్యలతో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ.

రోజూనాలుగు మోతాదులో మద్యం సేవించే మహిళలకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. యువతులు ముఖ్యంగా ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ లేదా ఇస్కీమిక్ స్ట్రోక్ అనే ప్రాణాంతక వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంది. మెదడు స్రావం యొక్క 1.2శాతం వినియోగం సబ్‌రాచ్నోయిడ్ రక్తస్రావం అనే వ్యాధి తో కప్పబడి ఉంటుంది. మద్యం సేవించే స్త్రీ తరచుగా తన రోజువారీ పనులను చేయడంలో విఫలమవుతుంది. కానీ మహిళలు మాత్రమే గాయాల బారిన పడుతున్నారు. కానీ ఈ గాయాల ప్రభావాలు పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా ఉంటాయి.

# నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం

మొదటి పేజీ తరువాయి

కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. జిల్లాలో ఉన్న వెలిగొండ, యర్రం చిన్న పోలిరెడ్డి, భవనాసి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ట్రూ అప్, సర్ చార్జీ, ఫిక్సిడ్ చార్జీల పేరిట గత ప్రభుత్వం 9 సార్లు సామాన్యుడిపై మోయలేని భారం మోపి విద్యుత్ రంగాన్ని నాశనం చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో రైతులు విద్యుత్ కోసం సబ్ స్టేషన్లు ముట్టడించి రోడ్లపై ధర్నాలు చేశారని కానీ ఇప్పుడు మన ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణయుగం కానుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## ఆప్యాయంగా ఆప్త మిత్రుని కలిసిన సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో సోమవారం ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మద్దిపాడు గ్రామంలో గల తన ఆత్మీయుడు, అభిమాని అయిన జన్నాభట్ల శ్రీనివాసరావు (వీరభద్ర హోటల్ పంతులు)ని వారి గృహములో కలిసి ఆప్యాయంగా, వారి కుటుంబ క్షేమ సమాచారం తెలుసుకొని, వారిచ్చిన తేనేటి విందుని స్వీకరించారు. కన్నా లక్ష్మీనారాయణని మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. మద్దిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రఘు బాబు, బీసీ నాయకులు శుద్ధపల్లి అనిల్, మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల నాగరాజు, శుద్ధపల్లి నరసింహారావు, వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ అనిల్, గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల చెంచయ్య, ఎండ్రపాటి బుల్లి, నూనె వెంకటేశ్వర్లు కన్నా లక్ష్మీనారాయణని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లోహిత, యశ్విత ఓణీల పండుగ కార్యక్రమం



పొదిలి, మేజర్‌న్యూస్:స్థానిక విశ్వనాధపురం లో ప్రముఖ ఎరువుల దుకాణం యజమాని ఎర్రారెడ్డి రాజశేఖర్ రెడ్డి, భాగ్యలక్ష్మిల ఓణీల వేడుకలు సోమవారం స్థానిక డ్రైవర్స్ కాలనీలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని చిన్నారులకు అక్షితలు వేసి దీవించారు.

కార్యక్రమంలో మీగడ ఓబుల్ రెడ్డి, మీగడ ఈశ్వర్ రెడ్డి, గోలమారి చెన్నారెడ్డి, హనీమూన్ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం రమణ రెడ్డి, ఎల్‌విసి కోటిరెడ్డి, స్థానికమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, భేత ప్రకాష్ రెడ్డి, అంకెపల్లి సుబ్బారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జర్నలిస్టులు ముల్లా బడే, షేక్ హబీబుల్లా, ఓబులశెట్టి రాధాకృష్ణ,కిలారి సుబ్బారావు,పింగళి భానుచందర్, షేక్ అహ్మద్, కొండలు, పిల్లుట్ల రామారావు, పట్నం శ్రీనివాసులు, కోవూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధి మీరే





- మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షునిగా కీలక బాధ్యతలిచ్చాం
- సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి
- రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుతో సీఎం చంద్రబాబు నాయుడు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతిపక్షంలో ఉన్నపుడు ఐదేళ్లగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన పల్లా శ్రీనివాస్‌ను సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నారా చంద్రబాబు మాట్లాడుతూ నమ్మకంతో అతిపెద్ద బాధ్యత నీకు అప్పగించాం. సమర్ధంగా నిర్వహించాలి. అధికారంలో ఉన్నపుడు ప్రతి కార్యకర్తను దగ్గర చేర్చుకోవాలి. ప్రతి ఒక్కరికీ తగు గౌరవం కల్పించాలి. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుండి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలి. యువతతోనే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయి. జాతీయ అధ్యక్షునిగా పార్టీ పరంగా, ముఖ్యమంత్రిగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటాను. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలి. పార్టీ పరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తాను. సీనియర్ల సూచనలు, జూనియర్లు, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలి. వచ్చే నెల నుండి పార్టీ మెంబర్ షిప్ డ్రైవ్ కూడా పున:ప్రారంభించాలి. వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో పని చేసిన కార్యకర్తల్ని నియమించి గౌరవించాలి. అదే సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుడికీ తగిన గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. నాకంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారని నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి క్షణం కార్యకర్త నుండి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలి. కొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులు స్తబ్దుగా ఉన్నారని, వారందరినీ యాక్టి వేట్ చేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉందని అన్నారు. పార్టీ కార్యాలయంలో మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా ప్రతి మంత్రి కూడా నెలలో ఒక రోజు కనీసం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండబోతున్నారని తెలిపారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ అధినాయకత్వం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఏం కావాలన్నా అందించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని నారా లోకేశ్ తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం అనునిత్యం కష్టబడతానని, సీనియర్ల సలహాలతో పార్టీకి యువరక్తం ఎక్కించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పల్లా శ్రీనివాస్ అన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా చొరవ తీసుకుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. కష్టబడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే బీయన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెర్నమిట్ట పేర్లమా న్యంలో సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని స్థానిక మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన విందు కార్యక్ర మంలో సంతనూతనపాడు శాసనసభ్యులు బియన్ విజయ్ కుమార్ ముస్లిం సోదరి సోదరమనులకు కేక్ కటింగ్ చేసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరు బాబు, వాసేపల్లి వెంకటేష్ రెడ్డి, వివరం గోవింద్, షేక్ కాలేషా, షేక్ అమానుల్లా, షేక్ మన్సూర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటని కలసిన బీసీసాధికార నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాస రెడ్డిని బిసి సాధికార సంఘం నాయకులు కలిశారు. ఒంగోలు యంపిగా గెలిచిన మాగుంట శ్రీనివాస రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో బిసిలకు సమూచిత స్థానం కల్పించాలని, బిసిల అభివృద్ధికి కృషి చేయాలని బిసి సాధికార సంఘం నాయకు లు కోరారు. సాధికార సంఘం నాయకులు ఛత్తదా శ్రీ వైష్ణవ్, సాధికార స్టేట్ మెంబెర్ టి.లక్ష్మి నారాయణ బాబు, టిడిపి రజక సాధికార కమిటీ దర్శి నియోజకవర్గం కన్వీనర్ పూరిమెట్ల ఎల్లయ్య తదితరులు కలసి పూలమాల, శాలువాతో యంపిని ఘనంగా సన్మానించారు.

## ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌ని కలిసిన ఉదయ్ శంకర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌ని, రాష్ట్ర బీజేపీ కార్య దర్శి కోలా ఆనంద్‌ను తిరుమలలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిశెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. గిద్దలూరు అసెంబ్లీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మంత్రి గొట్టిపాటిని కలిసిన విద్యుత్ శాఖ సీఎండీ



అద్దంకి, మేజర్‌న్యూస్. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఆ శాఖ సీఎండి సంతోష్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చిలకలూరిపేట లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఆయన వెంట అద్దంకి ఈ. ఈ నల్లూరి మస్తాన్ రావు ఉన్నారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,78,196లు

### భూతరాజు శ్రావ్య రూ.1,00,232లు విరాళం అందజేత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 2,78,196 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజా టికెట్లు ద్వారా రూ.1,00,830లు, లడ్డుప్రసాదాలు అమ్మకంద్వారా రూ.37,190లు, శాశ్వత అన్నదాన పథకానికి రూ.90,060లు, దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి రూ.50,116లు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి, దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి హైదరాబాద్ కాచిగూడ వాస్తవ్యులు భూతరాజు శ్రీనివాసులు కుమార్తె పశ్చిమగోదావరి భూతరాజు శ్రావ్య రూ.1,00,232లు ఇచ్చినట్లు దాతలను దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహాబాబు, చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, కె.వెంకటరావు స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఆదివారం రాత్రి జరిగిన పల్లకీ ఉత్సవం, రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## అదరగొడుతున్న బాపట్ల యువత



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగారపురం వాస్తవ్యుడు పసుపులేటి పవన్ శ్రీ, అతని స్నేహితుడు సాకేత్ సంగీత రంగంలో రాణిస్తూ ఎన్నో మైలురాయిలు దాటుకుంటూ నూతన వరవడి సృష్టిస్తూ సాహిత్ శర్మ ములుపురు స్వామి బ్రహ్మానంద తీర్థ చరిత్రను వెబ్ సిరీస్ గా యూట్యూబ్ లో రిలీజ్ అయ్యి ఎన్నో వేల వ్యూస్ ని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా ఈ వెబ్ సిరీస్ లో భాగంగా దత్త చరిత్రను ఒక హరి కథా రూపం లో లిరికల్ వీడియో ని శ్రీ పాద వల్లభ ఆలయం పిఠాపురం లో విడుదల చేసారు. సిరీస్ డైరెక్టర్ సాహిత్ శర్మ, ఈ సిరీస్ కి మాటలు అందించిన సాకేత్, సంగీతం అందించిన పవన్ శ్రీ పసుపులేటి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలసిన విభిన్న ప్రతిభావంతులు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటి మంత్రి, యువగళం సారథిని విభిన్న ప్రతిభ వంతులు కలిశారు. మంగళ గిరిలో నారా లోకేష్‌ని కలిశారు. విభిన్న ప్రతిభ వంతులు పెన్షన్ ను పెంచటం పట్ల లోకేష్‌ను అభినందించారు. విభిన్న ప్రతిభ వంతులు ఆర్థిక అభివృద్ధికి, ఉద్యోగాలు కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని మంత్రిని కోరారు. రాష్ట్ర విభిన్న ప్రతిభ వంతుల ఆర్గనైజేషన్ సెక్రటరీ సందు వెంకటరావు, దర్శి నియోజకవర్గం అధ్యక్షులు పూసల ఓబయ్య, ఏనుమల ఏడు కొండలు తదితరులు లోకేష్ ని కలసి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

- రెవిన్యూ మంత్రి అనగానికి అపూర్వ స్వాగతం
- చరిత్రను తిరగరాసి కీలక శాఖను అందుకున్న అనగాని
- అభివృద్ధితో దూసుకుపోబోతున్న రేపల్లె నియోజకవర్గం
- అందరివాడుగా ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్న అనగాని





# అభివృద్ధి ప్రదాతకు అడుగడుగున ఘన స్వాగతం

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అందరివాడిగా పేరు ప్రఖ్యాతలు ఘటించి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా ఎంతగానో అభివృద్ధి పథంలో నడిపి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా తొలిసారిగా రేపల్లె విచ్చేసిన మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు బైక్ ర్యాలీలు, డప్పు వాయిదాలతో బాణాసంచా పేల్చుతూకూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జనసేన, బిజెపి, టిడిపి, కూటమి శ్రేణులు కార్యకర్తలు ,నాయకులు, సోమవారం సాయంత్రం అపూర్వ స్వాగతం పలికారు. పెనుమూడి చెక్ పోస్ట్ నుం చి ప్రారంభమైన ఈ ర్యాలీ ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు నుండి రింగ్ రోడ్ మీదుగా కృష్ణ టాకీస్, తాలూకా ఆఫీస్, రైల్వే స్టేషన్ ,వద్దగల ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అంబేద్కర్ ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మంత్రి అనగాని నివాళులర్పించారు. అక్కడి నుండి మున్సిపల్ ఆఫీస్ ,బస్టాండ్ ,లక్ష్మీ టాకీస్ సెంటర్ మీదుగా టిడిపి కార్యాలయానికి పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. ఎక్కువ సంఖ్యలో రేపల్లె నియోజకవర్గం



నుండి కూటమి శ్రేణులు ,నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మంత్రి కి అపూర్వ స్వాగతం పలికారు. నియోజకవర్గ ప్రజలందరికీ టాప్ లేని జీబు పైనుండి మంత్రి అనగాని అభివాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు .మహిళలు హారతులు పడుతూ స్వాగతం పలికారు. జిందాబాద్ అనగానిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలంటూ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు నినాదాలు ఇస్తూ ర్యాలీ జన ప్రభంజనం లా సాగింది .జనసేన బిజెపి టిడిపి ఉమ్మడి జెండాలు ద్విచక్ర వాహనాలపై పెట్టుకుని ర్యాలీగా టిడిపి కార్యాలయం వరకు సాగింది మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా రేపల్లె పట్టణానికి విచ్చేసిన రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు అపూర్వ స్వాగతం ప్రజలు పలికారు ఈ సందర్భంగా పూలదండలు శాలువాలు తో మంత్రి సత్య ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.అభివృద్ధి లో వెనుకబడిన నియోజకవర్గాని ఈ ఐదు సంవత్సరాల కాలంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధిలో నడుపుతూ ప్రజలలో చెరగని ముద్ర వేసుకుంటారని ప్రజలు ఆనందోత్సవంతో మునిగి తేలుతున్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి పరిచారని ఇప్పుడు మంత్రి అయ్యాక నియోజకవర్గం దేశంలోనే ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అనగాని నిరంతరం శ్రమిస్తారని తద్వారా నియోజకవం అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎంతగానో గర్వంగా చెబుతున్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసిన దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సుజనా చౌద రిని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్ర శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సోమవారం విజయవాడలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన అంతమొందించడానికి రాష్ట్ర ప్రజలందరూ కలిసికట్టుగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి వైపు పరుగులు పెట్టించగల సత్తా ఉన్న విజన్ కలిగిన నాయకుడిని ఎన్నుకున్నార న్నారు. సుజనా చౌదరిని అభినందించిన వారిలో తూర్పుకోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల చిన్న మాలకొండ య్య, చిన్న కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా మెటల్ రోడ్డు నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- రెండు రోజుల్లో ప్రారంభం కానున్న రోడ్డు నిర్మాణ పనులు
- మోడల్ స్కూల్ రోడ్డును సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం సాయంత్రం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గార్లపేట రోడ్డులో గల ఆదర్శ పాఠశాలకు వెళ్లే మట్టి రోడ్డును, పాఠశాలను సందర్శించారు. అద్వానంగా ఉన్న మోడల్ స్కూల్ రోడ్డును తారు రోడ్డుగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను పిలిపించి ఆదేశించారు. వర్షాలు వస్తే విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఇబ్బంది పడతారని ఈలోపు అధ్వానంగా ఉన్న మట్టి రోడ్డును మెటల్ రోడ్డుగా నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఆదర్శ పాఠశాలను, వసతి గృహాన్ని పరిశీలించి పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సర్వ శిక్ష అభియాన్ అధికారులను సంప్రదించి ప్రతిపాదనలు తయారు చేయించాలని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావుకు సూచించారు. అనంతరం గార్లపేట రోడ్డు నుంచి శంఖవరం మీదుగా కందుకూరు ఉన్న రోడ్డును ఆయన పరిశీలించారు. శంకవరంలో గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతానని వారికి ఎమ్మెల్యే తెలియజేశారు. ఆయన వెంట కనిగిరి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మినేని వెంకట్ రెడ్డి, నాయకులు షేక్ అహ్మద్, షేక్ బారాయి మామ్, తమ్మినేని సురేంద్ర, శ్రీను, కొండలు, నాగ, ఆర్ అండ్ బి ఏఈ ఫిరోజ్ తదితరులు ఉన్నారు.



# గిరిజనుల అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం

## - దామాచర్ల జనార్ధన్

ఒంగోలు మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు దామాచర్ల జనర్ధన్ ను యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానిచడం జరిగింది. 2019లో చంద్రబాబు నాయుడు కందుకూరు బహిరంగ సభలో యానాది కార్పొరేషన్ ఇచ్చి, ఇల్లు, ఇల్లాస్తలు ఇస్తామని హామీ ఇవ్వటంతో యానాది హక్కుల పోరాట సమితి టిడిపి పార్టీ కి మద్దతు తెలిపింది. యానాదులకు అన్ని పథకాలు వచ్చే విధంగా సహాయం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే జనర్ధన్ ను విజ్ఞప్తి చేయగా యానాది కార్పొరేషన్ ఏర్పాటు విషయంలోను, పథకాలు యానాది ప్రజలకు అందే విధంగా సహాయం చేస్తానని అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యానాది సంఘాల నాయకులు యాకాసిరి అంజిబాబు, యాకాసిరి జలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 20తో అగ్రికల్చర్ ప్రవేశాల దరఖాస్తుకు ముగింపు



దర్శి, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్‌జి రంగ వ్యవసాయ విశ్వ విద్యాలయం నిర్వహించే డిప్లొమా కోర్స్‌లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడు దల చేసినట్లు ప్రిన్సిపాల్, సైనిటీస్ట్ సంధ్యా రాణి తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ నెల 20 చివరి తేది అని తెలిపారు. వివరాలు కోసం దర్శిలోని వ్యవసాయ విద్యాలయం పని దినాలలో కలవ వచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇతర వివరాలు కోసం 984867 6209 నెంబర్‌ను సంప్రదించ వచ్చునని తెలిపారు.

## యాదవులకు సముచిత స్థానం తెదేపాలోనే: సర్వేశ్వరరావు యాదవ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడుగా పల్లా శ్రీనివాస్(గాజువాక శాసనస భ్యులు) యాదవ్‌ని పార్టీ అధిష్టానం నియమించడం సంతోషకరం. చంద్రబాబు నాయుడు యాదవ సామాజిక వర్గం కు పెద్దపీట వేయడం హర్ష దాయకం.పల్లా శ్రీనివాస్ యాదవ్ కి అభినందనలు చంద్ర బాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు బాపట్ల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నర్రా వెంకట సర్వేశ్వరరావు యాదవ్.

## త్యాగాలకు మారుపేరు బక్రీద్



పామూరు, మేజర్‌న్యూస్: బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలో సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హాజీ గౌస్, టిడిపి పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ గౌస్ బాషా ఆలింగనం చేస్తూ అందరికీ ఈద్ ముబారక్ చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగం ఆదర్శనీయం అన్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను జరుపుకుంటారన్నారు. ఇస్లాం సూచించిన సన్మార్గంలో నడిచి పేదలకు దానధర్మాలు చేయాలని పేదరికం లేని సమాజా నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు షేక్ హాజీ గౌస్, షేక్. గౌస్ బాషా, మౌలానా, ముల్లపాటి రసీద్, చిన హాజి మలన్, జిలానీ, షేక్ అబ్దుల్, సింగనపల్లి రజాక్, షేక్ మస్తాన్, సుభాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో గల ఈద్గా వద్ద బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తర్లుపాడులో చెరువు కట్ట వద్ద గల ఈద్గాలో మత పెద్ద ఇమామ్ ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం గురించి తెలిపారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, జీవితకాలంలో ఒక్కసారైన హజ్ యాత్ర చేయాలనే నియమం ఉంది. అది కూడా కష్టపడి సంపాదించిన సొమ్ముతో, ఎలాంటి స్వార్థపూరిత ఆలోచనలు లేకుండా, రాగద్వేషాలను వదిలేసి మానవతను వ్యాప్తి చేయాలన్నానే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశ్యం. ఇదే సమయంలో ఖుర్బానీ ఇస్తారు కాబట్టి దీన్ని ఈదుల్ ఖుర్బానీ అని అంటరాని విశిష్టత తెలియజేశారు.

# అల్లా ఆశీస్సులు మానవులందరికి లభించాలి: జిలనిమాలిక్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పవిత్రమైన బక్రీద్ ఈద్ ముబారక్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాయలసీమ, తెలంగాణ, కోస్తాంధ్ర తెలుగు ప్రజలతో పాటు ముస్లిం సోదరులకు సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జె.ఏ.సి. రాష్ట్ర కన్వీనర్ యస్‌కె జిలనిమాలిక్ ఈద్ శుభాకాంక్షలు సోమవారం తెలిపారు. 'త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాల'ని, దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారని. మనవులందరికి అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని ప్రత్యేక ప్రార్థనల ద్వారా ఆకాంక్షించారు. బక్రీద్ ఈద్ ముబారక్ సందర్భంగా నాయబ్ బజార్ పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు వందల సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు అదే విధంగా మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన అల్లలతో మే నెల 13వ తేది నుండి ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈనెల 17వ తేది వరకు పోలీస్ బందోబస్తును కొనసాగిస్తూనే వున్నార న్నారు. అలాగే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ బక్రీద్ ఈద్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ఎస్ఐఓ కృషి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) భారత దేశంలో 42 సం.లుగా విద్యార్థి, యువకులను చైతన్య పరచి, దైవాఆదేశాలకు అనుగుణంగా సమాజ పునర్నిర్మాణానికి సంసిద్ధుల్ని చేస్తోంది. విద్యాలయాల్లో నైతిక విలువలను పెంపొందిస్తూ, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ఎస్ఐఓ కృషి చేస్తోంది. ప్రతి ఆదివారం చిన్న పిల్లలకు, విద్యార్థులకు, యువకులకు నైతిక శిక్షణ కొరకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తోంది, ఈదుల్ అజ్హా సందర్భంగా, పాలస్తీనా భూభాగంపై ఐక్యరాజ్య సమితి ఆదేశాల్ని బేఖాతరు చేస్తూ దమన కాండను కొనసాగిస్తూ, అమాయక చిన్నారులపై, ఆసుపత్రులపై, శరణార్థి శిబిరాలపై బాంబుదాడులు చేస్తూ రాక్షస కాండ నిర్వర్తిస్తున్న ఇజ్రాయిల్ తీరును వివరించి, తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ దారుణాన్ని నిరసిస్తూ ఇజ్రాయిల్ కంపెనీ ఉత్పత్తుల్ని బహిష్కరించనలసినదిగా పిలుపునిచ్చింది. అలీనదేశ పౌరులుగా మనం దౌర్జన్యకారుల దుర్మార్గాన్ని నిరసించి, పీడిత ప్రజల పక్షాన నైతిక మద్దతను ప్రకటించడం మన బాధ్యత అని ఎస్ఐఓ పిలుపునిస్తోంది. పాలస్తీనా గురించి ఎక్స్‌పో కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖదీర్ బాషా (ఎంపీజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్), రోషన్ మొహిద్దీన్ (జాతీయ కార్యదర్శి ఎస్ఐఓ ఇండియా), మొయిన్ రషీద్ (రాష్ట్ర సలహా మండలి ఎస్ఐఓ ఆంధ్రప్రదేశ్), నాయబ్ రసూల్ (ప్రకాశం జిల్లా ఆర్గనైజర్), ఫయాజ్ హుస్సేన్ (యూనిట్ ప్రెసిడెంట్), సుభాని (యూనిట్ సెక్రటరీ), ఎస్ఐఓ సభ్యులు, చోటి మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పవిత్ర బక్రీద్ పండుగ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: త్యాగాలకు మారుపేరుగా పెద్దలను స్మరించుకుంటూ ముస్లిం మైనారిటీ సోదరులు అతిపవిత్రంగా జరుపుకునే పవిత్ర బక్రీద్ పండుగను సోమవారం మండలంలో ముస్లింసోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని సి.ఎస్.పురం, కోవిలంపాడు, నల్లమడుగుల, అరివేముల, డిజిపేట, ఆనికాళ్ళపల్లె, ఉప్పలపాడు, ఏ.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఈద్గా మైదానాలను రంగులతో అలంకరించారు. పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లింసోదరులు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి అనంతరం ఈద్గా వద్దకు వెళ్లి ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుని అనంతరం మతపెద్దలు భోదనలను వింటూ పెద్దలను స్మరించుకుంటూ ప్రార్ధనలు చేసి అనంతరం ఈద్గాల వద్ద దానధర్మాలు చేశారు. బక్రీద్ సందర్భంగా ముస్లింసోదరులు ఇండ్లవద్ద దానధర్మాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పలుగ్రామాలల్లో సందడి నెలకొన్నది. బక్రీద్ పండుగ సందర్భంగా మండలంలోని ఈద్గాల వద్ద శాంతిభద్రతలను స్థానిక యస్ఐ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పర్యవేక్షించారు.

# జి.ఓ నెం.117ను రద్దు చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని బిటిఎ జిల్లా కార్యాలయం నందు కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు మాట్లాడుతూ జి.ఓ నెం.117 వలన పాఠశాల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, 117 జి.ఓను రద్దు చేసి అస్తవ్యస్తంగా ఉన్న విద్యా వ్యవస్థను నూతన ప్రభుత్వం గాడిన పెట్టాలని తెలియజేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్సీ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గత ప్రభుత్వం కొన్ని అనవసరమైన కార్యక్రమాలు తీసుకురావడం వలన బోధన కుంటుపడిందని తెలియజేస్తూ, బోధనను మెరుగు పరచడానికి ప్రభుత్వం చొరవ చూపాలని తెలియజేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకటరావు మాట్లాడుతూ చాలాకాలం నుండి పెండింగ్‌లో ఉన్న 11వ పిఆర్‌సి, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఐఆర్ ప్రకటించి,12వ పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని కోరారు. ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని, జిల్లా నాయకులు రాష్ట్ర నాయకుల సహకారంతో జిల్లాలో శాఖలు లేని మండలాలలో శాఖలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి.మాల్యాద్రి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రతి మండలంలో బిటిఎ మెంబర్షిప్ ప్రారంభించి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. జిల్లా ప్రధానకర్యదర్శి వేల్పూరి మాదవ మాట్లాడుతూ ఉపాధ్యాయులపై పెను భారంగా ఉన్న యాప్‌ల భారం తగ్గించి ఉపాధ్యాయులు భోదనపై దృష్టి పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు పి.సువర్ణ బాబు, పి.జాల రామయ్య, యం.వెలిగొండయ్య, కోటేశ్వర రావు, జి.రంగా రావు, కృష్ణమూర్తి, పి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి డాక్టర్ స్వామిని కలిసిన జిల్లా ఎస్పీ సునీల్



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామిని జిల్లా ఎస్పీ జిఎస్ సునీల్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి తొలిసారిగా తన స్వగ్రామమైన మండలంలోని తూర్పునాడు గ్రామానికి ఆదివారం రాత్రి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సం దర్భాన్ని పురస్కరిం చుకొని జిల్లా ఎస్పీ జిఎస్ సునీల్ మంత్రి డాక్టర్ స్వామిని మర్యాదపూ ర్వకంగా కలుసు కొని మం త్రి డాక్టర్ స్వామికి అభినందన తెలిపా రు.

## బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలో బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కనిగిరి పట్టణంలోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రార్ధనలు చేశారు. ప్రార్ధన అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పట్టణంలోని దొంతులమ్మ దేవస్థానం, శివాలయంలో పూజలు చేశారు. దేవస్థానం కమిటి సభ్యులు శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పండుగ సందర్భంగా మండలంలోని రామాయపట్నం, చాకిచర్ల, ఉలవపాడు, కరేడు తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు మసీదుల్లో, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ ప్రాముఖ్యత గురించి ఇమామ్ వివరించారు. ప్రత్యేక ప్రార్థనలు, ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపు కున్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు





అద్దంకి మేజర్‌న్యూస్:అద్దంకి పట్టణ, మండల పరిధిలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. పలుచోట్ల ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆయా చోట్ల జరిగిన ప్రార్ధనల్లో పాల్గొన్న మతపెద్దలు మాట్లాడుతూ మతగ్రంథంలో చెప్పిన విధంగా చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఇతరులకు సాయం చేసేందుకు ముస్లింలు ఎపుడూ ముందుండాలన్నారు. అన్యాయం జరుగుతున్న సమయంలో మనకెందుకులే అంటూ దూరంగా వెళ్లకుండా నిరోధించేందుకు ప్రయత్నించాలన్నారు. మద్యం, ధూమపానం, అక్రమ సంబందాలకు దూరంగా ఉన్నవారే మతబోధనలను అనుసరించిన వారవుతారని సూచించారు.

ప్రార్ధనా ప్రదేశాల వద్దకు వచ్చిన పేదలకు ఆర్థిక సాయం చేశారు. తోటి వ్యక్తికి సాయం చేసేగుణం చిన్నతనం నుంచి అలవర్చుకునేందుకు చిన్నారుల్ని సైతం ప్రార్ధనా ప్రదేశాలకు తీసుకువస్తామని పలువురు అన్నారు. అద్దంకి-శింగరకొండ రహదారిలోని పెద్దమసీదు, ఈద్గా వద్ద, ట్రైలర్స్ కాలనీ, అద్దంకి మండలం మణికేశ్వరం, ధేనువకొండలో ముస్లింలు పెద్దఎత్తున ప్రార్ధనలు చేశారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



పొదిలి మేజర్ న్యూస్: పొదిలిలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులు జేష్ఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులు పాల్గొని స్వామి వారికి కళ్యాణం జరిపించారు కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అనిల్ కుమార్ దంపతులు ఆకాంక్షించారు ప్రత్యేక పూజలు చేసి మార్కాపురం నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరుకుంట్ల అనిల్ కుమార్ తెలిపారు రెండవ వార్షికోత్సవ సందర్భంగా దేవస్థానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శ్రావణి వెంకటేశ్వర్లు,వెలిశెట్టి విజయ గౌరి,ఎక్కలి శేషగిరి, వెలిశెట్టి నారాయణ, శనగపల్లి నాగేశ్వరరావు దేవస్థానం అర్చకులు తదితరులు మహోత్సవంలో పాల్గొన్నారు.

# 23న మెగా కంటి వైద్య శిబిరం

పంగులూరు, మేజర్ న్యూస్: జిల్లా అంతత్వ నివారణ సంస్థ, శంకర్ నేత్రాలయ పెదకాకాని గుంటూరు వారి సహకారంతో ఈ నెల 23వ తేదీ ఆదివారం రోటరీ క్లబ్ పంగులూరు ఆధ్వర్యంలో మెగా కంటి శుక్లముల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు క్యాంప్ ఇంచార్జి చిలుకూరి వీరరాఘవయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం పంగులూరు లోని రోటరీ కార్యాలయ భవనం దగ్గర ఉదయం 9గంటల నుండి, మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని చెప్పారు. ఈ శిబిరంలో పాల్గొనేవారు వారి యొక్క ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ,లేదా ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్సులు తీసుకొని రావాలని వీర రాఘవయ్య తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: త్యాగానికి ప్రతీక బక్రీద్ అని, ఇస్లాం శాంతిని బోధిస్తుందని మసీద్ ఇమామ్‌లు పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా సోమవారం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేశారు. ఈద్గా వద్దకు విచ్చేసిన ముస్లింలను ఉద్దేశించి వారు బక్రీద్ సందేశం వినిపించారు. ఇస్లాం బోధనల ప్రకారం ప్రతి ముస్లింలో త్యాగస్ఫూర్తి నిండి ఉంటుందన్నారు. మండలంలోని తూర్పుగంగవరం, నాగంబొట్లపాలెం, రమణాలవారిపాలెం, రజా నగరం, గంగపాలెం, తాళ్లూరు గ్రామాల్లో ఈద్గాలు, మసీదుల్లో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు.

# నాలుగు ఆవులు చోరీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్:మండలంలోని పోలవరం గ్రామంలో నాలుగు ఆవులు చోరికి గురైన సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన నంబూరి యాకోబు తమిళనాడు లోని కోయంబత్తూరు నుండి ఆవులు కొనుగోలు చేసి మేపుతున్నాడు. ఒక్కొక్క ఆవు రూ.70వేలకు కొనుగోలు చేసి మేపుతున్నారు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో మేత వేసి ఇంటికి వెళ్ళాడు. తెల్లవారు వచ్చి చూసే సరికి నాలుగు ఆవులను గుర్తుతెలియని వ్యక్తులు తోలుకుపా య్యారు. వీటి విలువ సుమారు రూ.2.80లక్షలు ఉంటాయని బాధితుడు తెలిపారు. దీనిపై ముండ్లమూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

– భూసిరెడ్డి శంకర్ రెడ్డి –



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం అన్నారు. ఆదివారం భద్రాచలంలో జరిగిన కాన్ఫరెన్స్, అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ మేరకు డిస్టిక్-3150 గవర్నర్ బూసిరెడ్డి శంకర రెడ్డి, కాన్ఫరెన్స్, అవార్డుల చైర్మన్ కోరె చంద్రమౌళి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఆంధ్ర రీజియన్‌లో బెస్ట్‌థర్డ్ అవార్డు ప్రెసిడెంట్‌గా తాళ్లూరి సాంబశివరావు, బెస్ట్ ఆర్‌టిఎన్ అవార్డు జాష్టి వెంకట మోహన్ రావు, బెస్ట్ ఫస్ట్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డు ఇంటూరి ఆంజనేయులు ప్రజారోగ్యం, పర్యావరణం, ఆర్థికాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమం, విద్యాభివృద్ధి, ప్రపంచ శాంతిపై జరిపిన కార్యక్రమాలకు ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివ రావు, సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, ఇంటూరి ఆంజనేయులు, విజయలక్ష్మి దంపతులు, రోటరీ సభ్యులు చెరుకూరి అంజిబాబు, మాదాల సాంబశివరావు, క్లబ్‌శ్రేయోభిలాషులు ఇంటూరి వంశీ,షేక్ రఫీ పాల్గొన్నారు.

# నేడు శివాలయం రెండో వార్షికోత్సవం



ముండ్లమూరు, మేజర్ న్యూస్: మండల కేంద్ర మైన ముండ్లమూరు లోని శ్రీ భ్రమరాంబ మల్లికా ర్జున స్వామి దేవాల యం రెండో వార్షి కోత్సవం మంగ ళవారం జరుగుతుం దని నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు పూజారి దుర్భాకుల నగేష్ శర్మ తెలిపారు. ముండ్లమూరు పరిసర గ్రామాల్లోని భక్తులు ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకోవాలని కమిటీ నిర్వాహకులు కోరారు.

# మంత్రి గొట్టిపాటిని ఆశీర్వదించిన సింగరకొండ దేవస్థానం అర్చకులు



అద్దంకి మేజర్ న్యూస్.: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఈఓ టి సుభద్ర నేతృత్వంలో అర్చకులు సోమవారం కలిసి ఆశీర్వదించారు. చిలకలూరిపేటలోని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో సుభద్ర పుష్పగుచ్ఛం అందజేశారు. అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ప్రసన్నాంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అర్చకులు కోటా లక్ష్మీనారాయణ, వేలమూరి శ్రీరామ్ మూర్తి, చంద్రశేఖర్,సిబ్బంది మోహనరావు, తదితరులు అన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: త్యాగానికి ప్రతికైనా బక్రీద్ పర్వదినాన్ని సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బుగ్గచలం ట్యాంక్ సమీపంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా పలువురు హిందూ సోదరులు ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.బక్రీద్ పర్వదినం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఎస్సై జి కోటయ్య సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కందుల



కొనకలమిట్ల మేజర్‌న్యూస్: సోమవారం ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం శాసనసభ్యులుగా కందుల నారాయణరెడ్డి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలంలోని నాగరాజు కుంట గ్రామానికి చెందిన పదిమంది తెలుగుదేశం కార్యకర్తలు తమ మొక్కును చెల్లించుటకై తిరుమల శ్రీవారి దర్శనానికి నాగరాజుకుంట గ్రామం నుండి తిరుమలకు కాలినడకన వెళుతున్న నేపథ్యంలో మార్గమధ్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి వద్ద మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వారిని కలసి కుశల ప్రశ్నలు వేసి వారికి సంఘీభావం తెలిపారు పాదయాత్ర చేస్తున్నావారిని ప్రశంసించారు కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ కుందూరు కాశిరెడ్డి తదితరులు ఉన్నారు.

# మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి గౌస్



పొదిలి మేజర్‌న్యూస్: బాగుండా శ్రీనివాసరెడ్డిని పొదిలిలోని హైదరాబాద్ రెస్టారెంట్ ఎదురు ఫైనాన్స్ ఆఫీస్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసిన టీఎన్ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పు గౌస్ పూలమాల వేశారు. ఆయన వెంట మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో బక్రీద్

### ఈద్గాలో, మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భక్రీద్ పండుగను సోమవారం ముస్లీం సమాజం ఎంతో భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ఒంగోలులో ముస్లీం సోదరులు ఈదాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మత పెద్దలు దైవ సందేశాన్ని ఇచ్చారు. ఇస్లాం బోధనల ప్రకారం ప్రతి ముస్లింలో త్యాగస్ఫూర్తి నిండి ఉంటుంద న్నారు. ఒంగోలులోని ఈద్గాలు, మసీదుల్లో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు.

## మాగుంటకు ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు



పొదిలి మేజర్‌న్యూస్: మాగుంట శ్రీనివాసరెడ్డి మార్కాపురంలో జరిగే ఓ కార్యక్రమం వెళ్తూ విశ్వనాధపురం లో హైదరాబాదు రెస్టారెంట్ ఎదురు ఫైనాన్స్ ఆఫీస్ వద్ద మాగుంట శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి పూలమల వేసి ఘన స్వాగతం పలికారు ఆయన టీడీపీ నాయకులుతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు సంఘ కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పప్పు గౌస్, కొనకనమిట్ల మరియు పొదిలి కన్వీనర్లు మోరబోయిన బాబురావు,మీగడ ఓబుల్ రెడ్డి , మాజీ కన్వీనర్ తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,టీడీపీ మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, మైనారిటీ నాయకులు ఖల్నాయక్, షేక్ ఖాదర్ వలీ, టెంట్ హౌస్ రాము, ఆమదాలపల్లి తెలుగు యువత అధ్యక్షులు మద్దిరాల నర్సారెడ్డి, ఉప్పలపాడు మాజీ ఉపసర్పంచ్ ఉలవ గోపి, సరైనోడు, షేక్ జిలాని, షేక్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని కలిసిన కందుల గౌతమ్ రెడ్డి



పొదిలి మేజర్‌న్యూస్: రాష్ట్ర రవాణా యువజన మరియు క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి మర్యాదపూర్వక కలిశారు. తన చిరకాల మిత్రులు అయిన రాష్ట్ర రవాణా యువ జన, క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని రాయ చోటిలో మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అత్యంత పిన్న వయసులో మొదటిసారి ఎమ్మెల్యేగా మంత్రిగా అవకాశం రావడం ఎంతో అభినందించ తగ్గ విషయమని, తన కృషి, పట్టుదల, అంకితభావం, కష్టాల ఫలితం, కార్యకర్తల పట్ల ప్రేమ రాంప్రసాదరెడ్డి ఇంతటి స్థాయిలో నిలబెట్టాయని కందుల గౌతంరెడ్డి మనస్ఫూర్తిగా అభినందించారు.





# సైకో పాలన అంతం...సుపరిపాలన మా పంతం

**త్వరలో అన్నా క్యాంటీన్లు పున:ప్రారంభం**

**ఒంగోలులో అన్న క్యాంటీన్ల వద్ద పార్టీ బృందం అన్నదానం ఏర్పాటు**

**ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల, షేక్ రియాజ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదవాడి ఆకలి తీర్చేది తెలుగు దేశం పార్టీ అని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. త్వరలో ఒంగోలులో అన్న క్యాంటీన్లు పున:ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఒంగోలు నగరం లోని కర్నూల్ రోడ్డులోని పవర్ ఆఫీస్ వద్ద వున్నా అన్నా క్యాంటిన్, కొత్త మార్కెట్ వద్ద వున్నా అన్నా క్యాంటిన్ల్‌ల వద్ద అబ్బూరి వెంకట్రావు, వారి మిత్రబృందం వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాలను జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా 6వ డివిజన్‌లోని కృష్ణుడి దేవాలయంలో దామచర్ల దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని 33వ డివిజన్ లోని శివప్రసాద్ కాలనీలో పోలేరమ్మ తల్లి కొలుపులు సందర్భంగా ఏర్పాటుచేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ సైకో పాలన పోయి సుపరిపాలన వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండబోతుందన్నారు. పేదవాడి ఆకలితీర్చే అన్న క్యాంటీన్లును నిలుపుదల చేసి జగన్‌రెడ్డి పేదల పొట్ట కొట్టారన్నారు. చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ల పున:ప్రారంభంపై సంతకం చేశారన్నారు. ఒంగోలు నగరంలో 4 చోట్ల అన్న క్యాంటీన్లు ఉన్నాయని, త్వరలో వాటిని పున:ప్రారంభిస్తామని దామచర్ల తెలియజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన శని వదిలిందన్నారు. కూడమి ప్రభుత్వ





పాలనతో రాష్ట్రం అభివృద్ధి చెందబో తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదవాని ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు పున:ప్రారంభంకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన ముఖ్య నేతలు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన జగన్

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**గొట్టిపాటికి అభినందనలు వెల్లువ**



పంగులూరు, మేజర్‌న్యూస్: గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి జగన్మోహన్ రెడ్డి అధోగతి పాలు చేశాడని, సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం స్వర్ణ యుగంలా మారుతుంది అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో వరుసగా 5వ సారి విజయదుందుభి మోగించి విద్యుత్ శాఖ మంత్రిగా పదవి స్వీకారం చేసి మొదటిసారిగా గొట్టిపాటి రవికుమార్ ముప్పవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ మంత్రికి నియోజకవర్గ నలుమూ లల నుండి కార్యకర్తలు, నాయకులు, మహిళలు అభినందనలు తెలియ జేశారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు పలువురు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గొట్టిపాటి రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పరిపాలనలో ఉమ్మడి ప్రకాశంజిల్లా అభివృద్ధికి నోచుకోలేకపోయిందని, గుండ్లకమ్మ జలాశయానికి గేట్లు నిర్మించకుండా లక్షలాది ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందకుండా ముఖ్యంగా 2వేల జాలర్ల కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. జిల్లాలో ఉన్న వెలిగొండ,యర్రం చిన్న పోలిరెడ్డి, భవనాసి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణయుగం కానుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరు మండల అధ్యక్షులు రావూరి రమేష్, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, పార్టీ ఎస్సీ సెల్ నియోజవర్గం అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గరిమిడి జగన్మోహన్ రావు, గొట్టిపాటి కాజా స్వామి, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, ఉన్నం రవి, అమర్తపూడి ఏసోబు (చిన్న), పలు గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా చెన్నారెడ్డి రాంబాబు జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్థానిక 7వ డివిజన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి రాంబాబు జన్మదిన వేడుకలు ఘనంగా 7వ డివిజన్ తెలుగు దేశం పార్టీ కార్యాలయం కేక్ కట్ చేసి రాంబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ దాచర్ల వెంకట రమణయ్య, చెన్నారెడ్డి శ్రీనివాసరావు, కె. తిలక్, సుదునగుంట శ్రీనివాసరావు, బెల్లం సురేష్, బెల్లం వాసు,దొండపాటి లక్ష్మణ్ తానికొండ సురేష్ కల్లూరి వెంకట లక్ష్మి డివిజన్ లోని







తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో ఫ్లెక్సీలు తొలగించేలా చర్యలు తీసుకుంటా: ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో పలువురు చోటా నాయకులు పబ్లిసిటీ కోసం ఆరాటపడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నాయకుని దృష్టిలో పడటానికి.. నాయకుడి మెప్పు పొందటానికి ప్రభుత్వ ఆస్తులను సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రధాన రహదారులపై గల కరెంటు పోల్స్ కు బ్యానర్లు ఏర్పాటు చేసి వాహనదారులకు ఆటంకం కలిగిస్తున్నారు. గతంలో బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సాయి బాబా గుడి వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల వలన రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. అప్పట్లో అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టిన పూర్తిస్థాయిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఆదేశాలు ఇచ్చిన దాఖలాలు లేవు. ప్రస్తుతం ప్రభుత్వ మారడంతో నూతన ఎమ్మెల్యే దృష్టిలో నిలిచేందుకు గల్లీ లీడర్లు ప్రధాన రహదారులను లక్ష్యంగా చేసుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరు రహదారిలోని ఫ్లైఓవర్ పై గల విద్యుత్ స్తంభాలకు ఓ వ్యక్తి అనధికారికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడు. సదర్ ఫ్లెక్సీ ఇటీవల ఊడిపోయి వాహనదారుల ను బెంబేలెత్తిస్తుంది. ఫ్లెక్సీ ఓడిపోవడం వలన అది గాలి కి ఊగుతూ ప్రమాదాలకు నిలయంగా మారింది. అధికా రులు ఎటువంటి అనుమతులు లేకుండా ప్రధాన రహ దారులపై విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల ను తొలగించి వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నా రు.





**ప్రధాన రహదారులపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దు**

తనకు పబ్లిసిటీ కన్నా ప్రజా శ్రేయస్సే ముఖ్యమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. ఇటీవల జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని ప్రధాన రహదారులపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కార్యకర్తలకు సూచించారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను నాలుగు రోజుల్లో తొలగించేలా అధికారులకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు. గతంలో ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ఫ్రేమ్ తగిలి ఓ వ్యక్తి చనిపోయిన విషయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత పాలనలో చేసిన తప్పిదాలను చేసేందుకు తాను సిద్ధంగా లేనని తనకు పబ్లిసిటీ కన్నా ప్రజల ప్రాణాలు ముఖ్యమని వెల్లడించారు. మరి ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల పై ఎన్ని రోజుల్లో ఆయన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

**ప్రమాద ఫ్లెక్సీ విషయం తెలపడంతో దుర్భాషలు**

బాపట్ల పట్టణంలోని గుంటూరు ఫ్లైఓవర్ పై ఓ వ్యక్తి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మెప్పు పొందేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ప్రమాద భరితంగా ఉందని మీడియా ప్రతినిధులు సోషల్ మీడియాలో తెలపడంతో సదరు వ్యక్తి ఫోన్ చేసి విలేకరులపై దుర్భాషలాడాడు. ఇష్టానుసారంగా మాట్లాడుతూ తన ఫ్లెక్సీ గురించే ప్రచారం చేస్తావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద భరితాన్ని తాను తెలియజేయడమే తన ఉద్దేశమని కేవలం ఫ్లెక్సీ అంశాన్ని మాత్రమే తాను ప్రస్తావించామని సదరు విలేకరి చెప్పిన వినకుండా దుర్భాషలాడాడు. ఈ విషయంపై మీడియా సంఘాల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతి లేకుండా ప్రభుత్వ ఆస్తులు వినియోగం**

అసలు ప్రధాన రహదారిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలను ఎటువంటి అనుమతి లేకుండా కొందరు ఫ్లెక్సీల కోసం వినియోగించడం పట్ల సామాజిక కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పబ్లిసిటీ కోసం కంపెనీల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చలనాలు చెల్లించాల ని చెప్పే అధికారులు ప్రధాన రహదారులపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న ఎందుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సమయంలో స్తంభాలకు కరెంట్ పాస్ అయితే పరిస్థితి ఏంటని ఫ్లెక్సీలు ఈదురు గాలులకు ఊడిపోయి వాహనాలకు తగిలితే జరిగే ప్రమాదం ఏమి టని నిలదీస్తున్నారు. ఏదో ఒకరోజు రెండు రోజులు అం టే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవచ్చు కానీ నెలల తరబడి స్తంభాలకు ఐరన్ ఫ్రేములు వేలాడుతూ ప్రజల ప్రాణా లకు ఆటంక కలిగించేలా ఉంటున్న అధికారులు స్పం దించడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికై నా అధికారులు ప్రధాన రహదారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను తొలగించి మరోసారి విద్యుత్ స్తంభాలకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఆదేశాలు ఇవ్వాలని ప్రజల కోరు తున్నారు.

**ప్రమాద భరితంగా ఫ్లై ఓవర్లపై ఫ్లెక్సీలు**

ప్రధాన రహదారులతో పోలిస్తే ఫ్లైఓవర్ బ్రిడ్జిలు రాకపోకలకు ఇబ్బందిగా మారతాయి. అటువంటి ఫ్లై ఓవర్ బ్రిడ్జిలని కొందరు ఫ్లెక్సీలకు నిలయంగా మారుస్తున్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై స్తంభానికి ఫ్లెక్సీ ఏర్పాటు చేసేటప్పుడు జారిపడితే జరిగే ప్రమాదాలు ఊహించుకోవడానికే కష్టంగా ఉంటుంది. అలాగే సాధారణ రహదారులతో పోలిస్తే బ్రిడ్జిపై అధికంగా గాలివీచి ఫ్లెక్సీలు ఊడిపోయే ప్రమాదం ఉంది ప్రస్తుత వర్షాకాలంలో ఈదురు గాలులు అధికంగా వీచే అవకాశం ఉన్నందువలన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని కోరుతున్నారు. బ్రిడ్జి పై ఏర్పాటు చేసిన స్థంబాలకు అనుమతులు లేకుండా రాత్రులకు రాత్రులే ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా వాహనదారులకు ప్రజలకు ఆటంకం కలిగించే ఫ్లెక్సీలను తొలగించి మరోసారి ఏర్పాటు చేయకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించండి: సీఐ వై శ్రీహరి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక గ్రామం లో ఏపీ టూరిజం వారిచే నడుపబడు తున్న హరిత రిసార్ట్స్ పేరు మీదుగా హరిత బీచ్ రిసార్ట్స్ సూర్యలంక అనే పేరుతోనే ఒక తప్పుడు వెబ్ సైట్ ను ఆన్ లైన్ లో నమోదు చేశారు. అందులో భాగంగా కొంతమంది వ్యక్తులు ఆన్ లైన్ లో హరిత రిసార్ట్స్ లో రూం బుక్ చేసుకునే క్రమంలో ఈ ఫేక్ వెబ్సైట్లోకి వెళ్లి లాగిన్ అవుతూ వాళ్లతో వాట్సప్ లో చాట్ చేస్తూ రూమ్ లను బుక్ చేసుకుని ఫేక్ వెబ్ సైట్ కు లింక్ చేసి ఉన్న ముద్దాయిల అకౌంట్ లో డబ్బులు కట్టి మోసపోవడం జరిగిందని సూర్యలంక హరిత రిసార్ట్ మేనేజర్ జి. అశోక్ ఫిర్యాదు మేరకు తప్పుడు వెబ్ సైట్ తయారు చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా సూర్యలంక హరిత రిసార్ట్ లో రూములు ఆన్ లైన్ లో బుక్ చేసుకోవాలనే వాళ్ళు ఆంధ్రప్రదేశ్ టూరిజం డిపార్ట్మెంట్ తరపున నిర్వహిస్తున్న నిజమైన సైట్ లో మాత్రమే బుకింగ్ చేసుకోవాలని కోరారు. ఏదైనా ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ చేసే క్రమంలో మీరు ఆపరేట్ చేస్తున్న వెబ్ సైట్ అసలైనదా లేదా నకిలీదా అని ముందుగా నిర్ధారించుకొని తరువాత మాత్రమే మీరు ఆ వెబ్ సైట్ లో మీ మీ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, లేనియెడల చిన్నచిన్న తొందరపాటు నిర్ణయాల వల్ల విలువైన మీ యొక్క కష్టార్జితాన్ని మోసగాళ్ళ చేతిలో పెట్టాల్సి వస్తుంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల రూరల్ సీఐ వై శ్రీహరి కోరారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులకు అత్యంత ప్రాముఖ్యమైన పర్వదినాలలో బక్రీద్‌ను సోమవారం మండలంలోని ముస్లిం సోదరులు ఆయా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టంగుటూరులోని పెద్ద మసీదు వద్ద ఉదయం 10 గంటలకు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఒంగోలు రోడ్డు లోని ఈద్గ వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్ద పవిత్ర బక్రీద్ పర్వదినం గురించి ముస్లిం సోదరులకు వివరించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదవ విద్యార్థులకు జై శ్రీకృష్ణ బీసీ సమితి ప్రోత్సాహకాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జై శ్రీకృష్ణ బీసీ సమితి ద్వారా ఈ సంవత్సరం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాలకు చెందిన ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల్లో పాసై 500 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన యాదవ విద్యార్థులకు, సీబీఎస్ఈ సిలబస్‌లో పాసైన జిల్లా మొత్తం మీద ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించి వారిని మంచి మార్గంలో పయనించడానికి దోహద పడాలని ఉద్దేశంతో మేము ఈ సంస్థను ప్రారంభించామన్నారు. గవర్నమెంట్ స్కూళ్లలో, ప్రైవేట్ స్కూళ్లలో చదివి 500 అంతకంటే ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులు మే నెల 31వ తేదీ చివరి తేదీ లోగా మా సంస్థకు విన్నవించుకోవాలని పత్రికల మూలంగానూ, సోషల్ మీడియా మూలంగానూ మేము తెలియజేశాం. నిర్ణీత గడువు లోపు విన్నపాలు పంపిన వారి వివరాలు సేకరించి ప్రతి మండలంలో ప్రైవేటు పాఠశాలలలో చదివిన వారు ముగ్గురికి, ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ముగ్గురుకి



చొప్పున మొదటి బహుమతి రూ.3వేలు, రెండవ బహుమతి రూ.2వేలు, మూడవ బహుమతి 1000 రూపాయలు చొప్పున ఈనెల 23వ తేదీ ఆదివారం ఒంగోలు పట్టణంలో ప్రకాశం భవన్‌కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నగదు బహుమతులు అందజేయుచున్నాము. జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ అధ్యక్షత వహిస్తున్నారు.

## మహనీయులు త్యాగ ఫలితమే బక్రీద్





దర్శి, మేజర్‌న్యూస్: ఎందరో మహనీయులు త్యాగ ఫలితమే బక్రీద్ అని మత పెద్దలు అన్నారు.త్యాగాన్ని క్షమను గుర్తు చేస్తూ, స్వార్థాన్ని త్యజించాలన్నదే బక్రీద్ పండుగ మనకు ఇచ్చే సందేశం. శాంతి, సామరస్యాలతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ముస్లీం సోదరులు ప్రార్థనలు నిర్వహిస్తారు. త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ పండుగ లాగే బక్రీద్ పండుగను కూడా ఈద్గాల్లో, మసీదుల్లో ఖుద్బా అనే ధార్మికప్రసంగంతో ప్రారంభించారు అనంతరం సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. దర్శిలో పోలీసులు ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేక ఏర్పాటు చేశా రు. ఈద్గాల్లో పండుగ వేడుకలను ఎంతో ఘనంగా, భక్తిశ్ర ద్ధలతో జరుపుకునేందుకు ముస్లిం సోదరులు, పిల్లలు భక్తి శ్రద్దల తో నిర్వహించారు ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. తీపి వంటకాలను తయారు చేసి స్నేహితులకు అందచేశారు.

**భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామంలో ముస్లిం సోదరులు త్యాగానికి, సత్యానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు సైతం ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలో పాల్గొని ఆలింగనం చేసుకుని చేయి చేయి కలిపి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్దకు వచ్చిన పేదలకు తమకు తోచిన రీతిలో ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే పులిపాడు, పసుపుగల్లు, ముండ్లమూరు, ఉమామహే శ్వరపురం, శంకరాపురం తదితర గ్రామాల్లో బక్రీదు పండుగ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద మత పెద్దలు బక్రీద్ పండుగ విశేషాలను ముస్లిం సోదరులకు వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండవారిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు తూర్పు గంగవరం గ్రామానికి చెందిన షేక్ యాసిన్ చిలకూరిపేటకు చెందిన తన స్నేహితుడు షేక్ సుభానితో కలిసి సోమవారం ద్విచక్ర వాహనంపై దర్శికి బయలుదేరారు. మార్గమధ్యలో దర్శి-చీమకుర్తి ప్రధాన రహదారిలో బెల్లంకొండవారి పాలెం మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువ కులకు గాయాలయ్యాయి. వెంటనే ప్రవేట్ వాహనంలో వారిని వైద్యశాలకు తరలించారు. మరో ద్విచక్ర వాహనం కూడా ఢీ కొన్నప్పటికి ఎటువంటి గా యాలు కాకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

## ఎమ్మెల్యే బిఎన్‌కి ఎపిటిఎఫ్ నాయకులు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డు, మర్రిచేట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎపిటిఎఫ్ సభ్యులు పలు సమస్యల మీద ఎమ్మెల్యేకి వినతి పత్రం అందచేశారు. ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ హామీ ఇచ్చారు.